

2లో.

## వనమా ఆతిథ్యాన్ని స్వీకరించిన కేసీఆర్

పుష్పగుచ్ఛమిచ్చి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన : వనమా రాఘవ

సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
గురువారం 2, మే 2024 పేజీలు : 4

## శాంతిభద్రతలు విఘాతం కలిగించొద్దు

- రఘునాథపాలెంలో కేంద్ర పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్
- అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్



**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా స్థానిక పోలీసు, కేంద్ర పోలీసు బలగాలతో రఘునాథపాలెం గ్రామంలో బుధవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...లోకసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సాగేలా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నాకా బందీ నిర్వహించిన పోలీసులు.. కీలక పాయింట్లపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేస్తున్నారని అన్నారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే కమిషనరేట్ వ్యాప్తంగా సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి అనేక ప్రాంతాల్లో వీధుల్లో తిరుగుతూ.. ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూనే..ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, అసాంఘిక శక్తులకు

మిగతా2 లో..



## కార్మిక హక్కుల రక్షణ దినం
# మే డే

**సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), అక్షరం న్యూస్:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే'డే సందర్భంగా సుల్తానాబాద్ పట్టణం లోని రైస్ మిల్స్ ఆపరేటర్స్,గుమస్తాలు, లారీ డ్రైవర్స్, ఆటో కార్మికులు మేడే జెండాలను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ, నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సి.ఐ.టి.యు.జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ ప్రపంచంలోని శ్రామికులందరూ జరుపుకునే మే'డే కార్మిక హక్కుల రక్షణ దినమని అన్నారు, 1920లో భారత దేశంలోకి మొట్టమొదటిసారిగా ఎర్రజెండా వచ్చిందని, ఆ ఎర్రజెండా నీడలో భారత కార్మిక వర్గం అనేక పోరాటాలు, సమ్మెలు, ప్రాణ త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకున్నారని తెలిపారు. కార్మిక వర్గం పొందిన హక్కులు, సౌకర్యాలని, పోరాటాలు ఉద్యమాలు త్యాగాల ఫలితమే తప్ప పాలకవర్గాలు, పెట్టుబడిదారులు దయతో ఇచ్చినవి కాదని అన్నారు.ప్రస్తుతం దేశంలో శ్రామికులకు నష్టం చేసే అనేక విధానాలను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని, ప్రధానంగా కార్మికులు, రైతులు,వ్యవసాయ కూలీలు,లాంటి ఉత్పత్తి శక్తులను కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడుదారులకు, బానిసలుగా, మార్చే విధానాన్ని రూపకల్పన చేశారని, విమర్శించారు. ప్రమాదకరమైన విధానాలు ఓడించాలంటే కార్మికులు,రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మే'డే త్యాగాలకు రూపమని అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న సౌకర్యాలు హక్కులు చట్టాలను రక్షించుకోవడం కోసం మే డే స్ఫూర్తితో ప్రతిఘటన పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు తాండ్ర అంజయ్య. రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు. లారీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పోగుల తిరుపతి గారు. బ్రహ్మాచారి. బాలకృష్ణ. మంజూర్. మునీర్. బండారి స్వామి. రమేష్. తిరుపతి. సంపత్. ఉపేందర్. రవీందర్. అబ్బాస్ తిలక్. చిరంజీవి. ప్రశాంత్. ప్రసాదు. రాము. సారయ్య. సుమన్, పాక మహేష్ నల్ల శ్రీనివాస్ బత్తిని క్రిష్ణ. విజయ్ న్యాతరి రమేష్ .న్యాతరి రాజు కూమార్ శ్రావణ్. సురేష్. రాంమూర్తి. లక్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థల అధినేతలకు
# కార్మికుల కష్టాల గురించి ఏం తెలుసు

అంతర్గాం లోని జిన్నింగ్ మిల్ మూతపడింది కాంగ్రెస్ పాలనలోనే

పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



2లో..

**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో** భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం, అంతర్గాం గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ మాజీ కోరుకంటి చందర్ గారి తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారు ఈ సందర్భంగా కారు గుర్తుకే ఓటేయాలి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ ప్రజలను వంచించి పెద్ద ఎక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నిజం చెబితే నమ్మరు అని, అబద్ధం చెప్తే నే నమ్ముతారు అని స్వయం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సందర్భాలు ఉన్నాయి. కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల సమస్యలను పరిష్కారం చూపించారు . అసలు కాంగ్రెస్ పార్టీ కి ఓటు ఎందుకు వేయాలి. 200 యూనిట్ల కరెంటు, ఫ్రీ అని మళ్ళీ రెండో నెలలు కలిపి బిల్లు ఇచ్చినందుకా... కరెంటు కోతలు, పొలాలకు నీళ్ళు ఇవ్వక 20 లక్షల ఎకరాలను పంటలను ఎండిపోయినందుకా, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ అని నోటిఫికేషన్ ఇవ్వనందుకా, టెట్ దరఖాస్తుకు 200 రూపాయల ఫీజు ను 1000 రూపాయలు పెంచినందుకా.. కాంగ్రెస్ పార్టీ వచ్చి 4 నెలలు కాకముందే వ్యవసాయం చిన్న బిన్నం అయింది, పంటలు ఎండిపోయి 200 మంది రైతులు, ఫ్రీ బస్సు తో ఆటో డ్రైవరన్నలు 50 మంది చనిపోయారు అని అంటే ఎక్కడ అని స్వయంగా ముఖ్యమంత్రి అంటున్నాడు. రైతులకు ధైర్యం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి మాట్లాడాలి.. కాని ఒక్క మాట కూడా మాట్లాడంలేదు. రైతు బంధు కు 7500 కోట్ల రూపాయలు ఎటు పోయినై బడా కాంట్రాక్టర్ల కు ముట్టినై డిసెంబర్ 9 తేదీన రుణమాఫీ చేస్తా అన్నారు.. ఇప్పుడు ఆగస్టు 15 తేదీన రుణమాఫీ చేస్తా అంటున్నారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం గా బిఆర్ ఎస్ కేసులు కార్యకర్తలపై కేసులు.. 10 సంవత్సరాల కెసిఆర్ గారి పాలనలో ఎక్కడైన ఇలా జరిగిందా.... మళ్లీ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కి ఓటు వేస్తే 6 గ్యారిటిలు ఒప్పుకున్నట్లే నేను సాదాసీదా మనిషిని, ప్రజల మధ్యలో ఉన్న నాయకున్ని, పిలిస్తే పలికే నాయకున్ని, ప్రజల కోసం పనిచేసే నాయకున్ని, నేను ఈ ప్రాంతానికి చెందిన వాన్ని నేను మాజీ సింగరేణి కార్మికున్ని నా కుటుంబం మొత్తం సింగరేణి కార్మికులే, వీకెండ్ నాయకులుగా కాకుండా 24 గంటలు ఇక్కడే ఉండే నాయకున్ని, ఇక్కడ ఓ కార్పొరేట్ అభ్యర్థి వస్తున్నాడు. వాళ్ళు కార్పొరేట్ వ్యవస్థ నుంచి వచ్చినవారు,, వాళ్ళకు కార్మికులు, వ్యవసాయ రైతుల భాదలు వాల్లకు ఏలా తెలుస్తాయి..

◆ రామగుండం పెద్దపల్లి జిల్లా, అక్షరం న్యూస్



## కార్పోరేట్ సంస్థల అధినేతలకు

# కార్మికుల కష్టాల గురించి ఏం తెలుసు





(మొదటి పేజీ తరువాయి)

**కార్పోరేట్ సంస్థల అధినేతలకు కార్మికుల కష్టాల గురించి ఏం తెలుసు**

పార్లమెంటు నియోజకవర్గ స్థాయి 4 రిజర్వాయర్ సీట్లు ఉంటే అందులో 3 ఒకే కుటుంబానికేనా.. అసలు వీళ్ళు ఈ ప్రాంతం వారు కారు.. కాని 70 సంవత్సరాల నుండి వీళ్లే ఈ ప్రాంతంలో గెలుస్తూ వస్తున్నారు.. కాని ఈ ప్రాంతానికి చెందిన ఏమి లేదు... కాంగ్రెస్ పార్టీ లో జెండా మోసిన అర్హతలు లేరా.. డబ్బుల బలం డిల్లీ లో ఉన్నవారిని ప్రలోభపెట్టి గలవు, నీకు వ్యతిరేకంగా ఉన్న మీ ఎమ్మెల్యేలను కూడా ప్రలోభపెట్ట గలవు. కాని ప్రజలను ఎలా ప్రలోభపెట్టి గలవు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయి కొడుక్కు ఎంపీ కావాలని ఆరాటం తండ్రి కి కుడుకుని చేయాలని ప్రయత్నం. ఇందులో భాగంగా కొప్పుల ఈశ్వర్ అనే నా పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒక కార్మికుడిగా కార్మిక హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడిన వ్యక్తి నేను ఎన్నికల కోసం నన్ను కార్మిక ద్రోహి అని వివేక్ గారు అన్నారు.. అయిన నీకు నీ కొడుక్కి కార్మిక కష్టాల గురించి ఏం తెలుసు, ఇప్పుడు పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అంటున్న మీరు ఈ 70 సంవత్సరాలలో ఎందుకు ఇక్కడ పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలు కల్పించాలని ఎందుకు ఆలోచనా రాలేదు. ఇదే అంతర్గాం గ్రామంలో ఉన్న జిన్నింగ్ మిల్ ను మీ తండ్రి వెంకట స్వామి గారు కేంద్ర జౌళి శాఖ మంత్రి గా ఉన్నప్పుడే కదా ఈ మిల్ మూతపడిందిఅదేవిధంగా ఇక్కడ గెలిచిన వారు చుట్టపు చూపుగా వచ్చిపోయే సంప్రదాయాన్ని చూస్తున్నాము, కాని స్థానికంగా ఉండి ఎప్పటికప్పుడు ప్రజల అందుబాటులో ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## వనమా ఆతిథ్యాన్ని స్వీకరించిన కేసీఆర్



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.01/ అక్షరం న్యూస్‌బీ:**ఏప్రిల్ 24వ తేదీన హైదరాబాద్ తెలంగాణ భవన్ నుంచి మొదలైన కేసీఆర్ బస్సు యాత్ర ఖమ్మం నుండి 30తేదీ సాయంత్రం ప్రారంభమైన బస్సు యాత్ర వైరా, తల్లాడ, జూలూరుపాడుల మీదుగా కొత్తగూడెం చేరుకుంది, ఆ సాయంత్రం కొత్తగూడెం రైల్వేస్టేషన్ సెంటర్ వద్ద అశేష జనవాహినిని ఉద్దేశించి ఆయన ఉత్తేజిత ప్రసంగం చేశారు, ఆ రాత్రి కొత్తగూడెం లోనే బస చేసిన కేసీఆర్ మే ఒకటవ తేదీన కొత్తగూడెం నుండి ఇల్లందు మీదుగా మెహెబుబాబాద్ తిరుగు ప్రయాణంలో భాగంగా పాత పాల్వంచ లోని మాజీ మంత్రి వనమా స్వగృహానికి చేరుకున్న కేసీఆర్ కు వనమా రాఘవ కుటుంభ సమేతంగా పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. వనమా ఆతిథ్యాన్ని స్వీకరించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొంత సేపు వనమా స్వగృహంలో వనమా కుటుంభ సభ్యులతో గడిపి అనంతరం ఇల్లందు కు బయలు దేరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీ సంతోష్, మెహబూబాబాద్ ఎంపీ కవిత, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు , ఎమ్మెల్సీ తాత మధుసూదన్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ జె సి కృష్ణ, ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీలు మడవి సరస్వతి, బాదవత్ శాంతి, బుక్యా సోనా, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు,నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు విఘాతం కలిగించొద్దు

(మొదటి పేజీ తరువాయి)



సహకరించ వద్దని కోరుతున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నచ్చిన వ్యక్తికి, ఓటువేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని పెర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. అక్రమ మధ్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్డ్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో వుంటూ విధులు నిర్వహిస్తున్నట్లు పెర్కొన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు శ్రీహరి, భానుప్రకాశ్, ఉదయ్ కుమార్ రమేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై పార్లమెంట్‌ను స్తంభింప జేశా...





**- ఈ గడ్డ వాసనలో పెరిగిన వాడిని..**
**- ఇక్కడే చదువుకున్నా..**
**- ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉంది..**
**- కొత్తగూడెం అభివృద్ధి లో తన ముద్ర పుష్కలం..**
**- భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం 120 లేఖలు రాశాం పార్లమెంట్ ను స్తంభింప జేశా**
**- జిల్లా గొంతుకనై పార్లమెంట్ లో గళమెత్తా..**
**- మీ వాడిని ఆశీర్వదించండి..**
**- కార్మిక, శ్రామిక వర్గానికి నామ నాగేశ్వరరావు మేడే శుభాకాంక్షలు...**
**- కొత్తగూడెం ప్రకాశం, ప్రగతి మైదానం , సెంట్రల్ పార్క్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్మాహించిన బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం/తల్లాడ మే 1 (అక్షరంన్యూస్):** బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరావు బుధవారం ఉదయం కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్, ప్రగతి మైదానం, సెంట్రల్ పార్క్ లో మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక వర్గానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ లో వాకింగ్ కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తి గతంగా కలిసి తన కారు గుర్తు పై ఓటు వేసిఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తాను రాజకీయాల్లోకి రాకముందు పాల్వంచ కేటీపీఎస్ లో పనిచేసిన రోజులను, ఆనాడు కార్మికుల తో , తోటి ఉద్యోగులతో కలిసి మెలిసి ఉన్న పరిస్థితులను అవగతం చేసుకుని, గతస్మృతులను వారితో పంచుకున్నారు .ఖమ్మం జిల్లా ప్రజలు రెండుసార్లు తనను ఆశీర్వదించి మంచి మెజార్టీ తో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే పార్లమెంట్ సాక్షిగా ఖమ్మం జిల్లా గొంతుకను వినిపించానని ,తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, జిల్లా జిల్లా సమస్యలపై పార్లమెంట్లో ప్రస్తావించి సాధించానని చెప్పారు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, పెండింగ్ విభజన సమస్యలపై గళమెత్తా నని చెప్పారు .పార్లమెంటులో రాష్ట్రం నుంచి ఉన్న బిజెపి , కాంగ్రెస్ సభ్యులు ఏనాడు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడలేదని చెప్పారు .కనీసం తాను సాగిస్తున్న పోరాటానికి కూడా సహకరించ లేదని

తెలిపారు .ఎంపీలందరూ లో తాను అత్యధిక రోజులు పార్లమెంటు హాజరై అందరికంటే ఎక్కువ సంఖ్యలో ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా పుట్టిన జిల్లా ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాపింప జేశానని తెలిపారు .

తాను పార్లమెంట్ లో ఉన్న ఎప్పుడు ఖమ్మం జిల్లా ప్రజల గురించే ఆలోచిస్తానని చెప్పారు .ఈ జిల్లా వాడినైన తనకు పాల్వంచ, కొత్తగూడెం తో ఎంతో అవినాభావ సంబంధం ఉందని, ఈ ప్రాంతంలోనే తాను చదువుకున్నానని చెప్పారు. పాల్వంచలో టెన్త్ వరకు, కొత్తగూడెంలో ఇంటర్ చదివానని , ఇక్కడి ప్రజలతో తనకు అనుబంధం ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు కాపాడగలిగే సత్తా ఒక్క బి ఆర్ ఎస్ ఎంపీలకు మాత్రమే ఉందని చెప్పారు .తెలంగాణ ప్రయోజనాలు నెరవేరాలి అన్న ఈ ప్రాంత సమస్యలు పరిష్కరిస్కారం కావాలన్నా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించి కెసిఆర్ కు సంపూర్ణ మద్దతుగా నిలవాలని నామా నాగేశ్వరరావు కోరారు

భద్రాచలం - కొవ్వూరు రైల్వే లైన్ కోసం పార్లమెంట్ సాక్షిగా ఎంతో పోరాటం చేశానని ,కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయమై 120 లేఖలు రాసి కేంద్ర మంత్రులను కలిశానని, ధర్నాలు చేసి పార్లమెంట్ సాక్షిగా కేంద్రాన్ని నిలదీశానని గుర్తు చేశారు .అలాగే ఈ ప్రాంత అభివృద్ధి విషయంలో తన ముద్ర ఉందని చెప్పారు .జాతీయ రహదారి నిర్మాణం లోనూ ,నూతన కలెక్టరేట్ నిర్మాణం లోనూ ,సింగరేణి సమస్యల పరిష్కారంలో పెద్ద ఎత్తున పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీయడం జరిగిందని చెప్పారు. సింగరేణి సంస్థను కేంద్ర కబంధహస్తాల నుంచి కాపాడటం కోసం పార్ల మెంటును స్తంభింపజేసి

పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్నా లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ ను ప్రైవేటు పరం కాకుండా కాపాడుకొని కార్మిక వర్గానికి న్యాయం చేయడం జరిగిందని తెలిపారు .కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ విషయంలోనూ తన ముద్ర ఉందని నామా గుర్తు చేశారు .కొత్త జిల్లా అయిన కొత్తగూడెంలో నవోదయ విద్యాలయం కోసం అలుపెరగని పోరాటం చేశానని నామ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాపు సీతామహాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు మోరే భాస్కర్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కొట్టు వెంకటేశ్వరరావు,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకు బాపన ప్రేమ్ దీప్, పాల్వంచ పట్టణ నాయకులు రమణమూర్తి నాయుడు, రేగడి మధు, జవహర్, సింధు తపస్వీ తదితరులు పాల్గొన్నారు.



## జెండా ఎగురవేసిన హమాలీ సంఘ నాయకులు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మే 1, అక్షరం న్యూస్:** 138 వ కార్మిక దినోత్సవ సందర్భంగా సుల్తానాబాద్ మండలం ఐత రాజ్ పల్లి గ్రామం లో సి.ఐ.టి.యు,హమాలీ సంఘ ఆధ్వర్యంలో జాతర గొండ ఐలయ్య జెండా ఎగురవేశారు.ఈ కార్య క్రమంలో కల్వల నారాయణ, న్యాతరి నారాయణ,జాతరగొండ రవి, దండవేని సతీశ్, వీర్ల సతీష్, ఏగుర్ల రాజు,న్యాతరి సంజీవ్,న్యాతరి మల్లయ్య,న్యాతరి ఓదెలు,న్యాతరి కొమురయ్య, వీర్ల కిష్టరీ,కుర్ర రాజయ్య, తౌంటి శ్రీనివాస్, తౌంటి సమ్మయ్య, కల్వల రమేష్, జాతరగొండ పోశాలు, సార్ల సంపత్, బుర్ర శశి, కాల్వ రాజయ్య. తదితరుల పాల్గొన్నారు.

## గుడారాలను తొలగించాలి...

**- పట్టించుకుని వ్యాపారులు గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 1:** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో కొందరు చిరు వ్యాపారులు తాత్కాలికంగా గుడారాలు ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు, మండల కేంద్రంలో ఈ నెల 3 తేది నుండి 5వ తేది వరకు మూడు రోజుల పాటు రెండవసారి శ్రీరేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ, విజయ దుర్గామాత ఉత్సవాలు జరుగనున్నాయి. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గ్రామస్తులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు తాత్కలిక గుడారాలను తొలగించాలని కోరారు. తొలగించడానికి చిరు వ్యాపారులు ముందుకు రాకుండా మొండికేశారు. దీంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమాశర్మతో పాటు జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐ నరేష్ బుధవారం సాయంత్రం సంఘటన స్థలానికి చేరుకోని గ్రామస్థులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు, చిరు వ్యాపారులతో మాట్లాడి పండుగ ఉత్సవాలు ముగిసే వరకు భక్తుల సౌకర్యార్థం తాత్కలిక గుడారాలను తొలగించి సహకరించాల్సిన బాధ్యత గురించి వివరించారు గుడారాలను తీయడానికి చిరు వ్యాపారులు ముందుకు రావడంతో మూడు రోజుల నుంచి గ్రామస్థులు చిరు వ్యాపారుల మధ్య తలెత్తిన వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్( మ ణికంఠ) గాదె మహేందర్ రెడ్డి, హరినాద్, దుబ్బాక నాగేష్, నర్సిరెడ్డి, సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

## నమ్మి వస్తే పిల్లలతో పని చేపిస్తున్నారు.

**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/మే1(అక్షర%శీ% న్యూస్) :** గంభీరావుపేట మండల లేబర్ పని చేపిస్తూ డబ్బులుఇవ్వకుండా బెదిరిస్తున్నా వ్యక్తి పై కేసు నమోదు ఎస్సై రామోహన్ తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర కు చెందిన విష్ణు రేణుక బ్రతుకు దెరువు కోసం తెలంగాణ రాష్ట్రానికి గత మూడు సంవత్సరాల క్రితం వచ్చి కూలీ పనులు చేస్తూ జీవనము కొనసాగిస్తున్నారు. ఐతే గంభీరావుపేట మండలం కేంద్రం, ముస్తఫ నగర్ కోళ్ల ఫారం వద్ద పనులకై గంభీరావుపేట మండల కేంద్రానికి వచ్చారు.ముస్తఫా నగర్ కి చెందిన రాజేష్ వద్ద గత కొద్దీ రోజులుగా మాతో పాటు పిల్లలతో కలిసి వచ్చి పనులు చేస్తున్నారు.అనంతరం పిల్లలతో పనులు చేపిస్తూ చేసిన రోజులకి వేతనం అడిగితే ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం పోలీసులను పిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్‌కు సత్కారం

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 1, అక్షరం న్యూస్.:** సుల్తానాబాద్ లోని తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలోని ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్, మాజీ భారత ఖోఖో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్‌ను ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్‌లో ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ నడుస్తున్న తీరును జనార్దన్ రెడ్డికి వివరించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌కు సహాయ సహకారాలు అందిచాలని మధుకర్ ఆయనను కోరారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సుల్తానాబాద్ ఖోఖో క్రీడకు పుట్టినిల్లని అలాంటి సుల్తానాబాద్‌కు ఖోఖో సెంటర్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం అభినంద నీయమన్నారు. పెద్దపల్లి జిల్లా క్రీడాకారులు సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు కోచింగ్ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం నుంచి సెంటర్‌కు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్ తో పాటు పలువురు ఉన్నారు.



# ఉపాధి కూలీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) మే 1 , అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో బుధవారం ఉపాది హామీ కూలీలకు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మహిళా హక్కులు, చట్టాలు, ఓటు హక్కుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ,బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మహిళా సంరక్షణ, అత్యవసర సమయాలలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లింగ వివక్షత, పి.సి, పి.ఎన్.డి.టి చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం, పిల్లల సంరక్షణ కొరకు ఏర్పాటు చేసిన పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలకు లబ్ధి చేకూరే లేబర్ కార్డు, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమాద బీమా పథకాల గురించి వివరించారు. అనంతరం కులీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ శారద, కూలీలు, పాల్గొన్నారు.



# గడ్డం వంశీకృష్ణను పార్లమెంట్‌కు పంపుదాం



**- కాంగ్రెస్ పార్టీ ను గెలిపించండి**

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) మే 1 అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలం లోని గొల్లపల్లి, నారాయణరావు పల్లి,సాంబయ్య పల్లి ,గర్రెపల్లి, భొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల గ్రామాల్లో బుధవారం రోజు ఎమ్మెల్యే విజయ రమణారావు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధర, ఉపాధి హామీ కూలీలకు రూపాయలు 400 , ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళకు లక్ష రూపాయలు, సంవత్సరానికి 30 లక్షల ఉద్యోగాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంపై 25 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వివరించారు.

ఇండ్లు లేని వారందరికీ జూన్ 15 నుంచి ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుంది తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎం.పీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం గ్రామాలల్లో ఉపాధి హామీ కూలీలతో పాటు గ్రామాల ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 5 న్యాయ గ్యారంటీలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాలరాసిన బిజెపిని ఎన్నికల్లో ఓడించండి..

**- కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి..**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు పిలుపు**



**ఖమ్మం/ తల్లాడ మే 1( అక్షరంన్యూస్):** మే ఒకటి ఖమ్మం కార్మిక చట్టాలను కాలరాసిన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ఓడించాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఖమ్మం స్థానిక రమణ గుట్ట 50 డివిజన్లోని కార్మికుల తో జరిగిన మేడే దినోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ రైతులపై నల్ల చట్టాలను రుద్దుతూ ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మారుస్తామని ని సిగ్గుగా కేంద్ర ప్రభుత్వం మంత్రులచే ప్రకటించటం దురదృష్టకరమని ఆయన వివరించారు దేశంలోని ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై సిబిఐ ఈడీలతో బెదిరింపులకు దిగజారిందని ఆయన అన్నారు అమరుల త్యాగంతో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం ఇతర కార్మిక హక్కులు చట్టాలను కార్మిక వర్గం సంఘటితమై పోరాడి పోరాడి కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో భాగంగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. నకరేకంటి. చిరంజీవి అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు పట్టణ నాయకులు బోడపట్ల సుదర్శన్, నర్రా రమేష్, గుమ్మడి బిక్షం, శాంతయ్య, గోపి సత్యం , సూరయ్య అయిదు మండల కార్యదర్శి నకిరేకంటి కుమారి ,5వ అధ్యక్షురాలు పావని శ్రీదేవి, మొగిలి విజయ, కొమ్ము రమేష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే





**ఖమ్మం/ వైరా మే 1( అక్షరంన్యూస్):** వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఐఎన్ యుసి జెండా ఆవిష్కరించారు. వైరా మేడే వేడుకలను పురస్కరించుకొని వైరామున్సిపాలిటీ నాలుగో వార్డ్ మాటూరు పేట నందు ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పాణ్యం భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఐ ఎన్ టి యు సి జెండాను ఎగురవేయటం జరిగింది. అనంతరం రాందాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కార్మిక విభాగమైన ఐ ఎన్ టి యు సి కీలక పాత్ర వహిస్తుందని, ఎంతోమంది కార్మిక నాయకుల్ని కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి ద్వారా ప్రజా ప్రతినిధిగా తీర్చిదిద్దిందని వైరా నియోజకవర్గంలో కార్మికులకు, ఐ ఎన్ టి యు సి నాయకులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించడంలో ముందుంటాన ని రాందాస్ నాయక్ హామీ ఇవ్వడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామ రెడ్డి కి కార్మికులు అత్యధిక స్థాయిలో ఓట్లు వేసి గెలిపించాలని రామదాసు నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కట్ల రంగారావు, రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు,చప్పిడి వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పాలెం భాస్కర్, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎస్కే మస్తాన్, అంబటిపూడి శ్రీను, పానం బాలరా జు, గుత్తికొండ నవీన్, రాధాకృష్ణ, రామకృష్ణ,యాకోబు, ఎస్కే మీరా, నాగరాజు, వెంకన్న, వెంకటేశ్వర్లు, నరేష్, అజీమ్, కిరణ్, తలారి మోహన్రావు, చిన్న అబ్రహం,అంబర్లపూడి నవీన్, రేగళ్ల మురళి,యామ ల భాస్కరరావు , వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేయండి

**- ప్రతి పక్ష పార్టీలు లేకుండా చేయడం కోసం కాదు**

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సింది రామోజీ**



**కొడకండ్ల,మే01(అక్షరం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అంటే అధికార పార్టీకి వణుకు అందుకే ఆ పార్టీ లేకుంట చేస్తాం అని మాటలు మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిందె రామోజీ మాట్లాడుతూ ప్రజలకు నెరవేరుస్తా మన్న ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేయండని,ప్రతి పక్ష పార్టీలు లేకుండా చేయడం కోసం కాదు అని అన్నారు. 100 రోజుల్లో అన్ని హామీలు పూర్తి చేస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ కూడ మొత్తం పూర్తి చేయలేదు అని అన్నారు. ప్రజల్లో 5 నెలలకే కాంగ్రెస్ పార్టీ పైన పూర్తి నమ్మకం పోయిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మెన్ పేరం రాము,మాజీ జిసిసి చెర్మెన్ అభిమాన్ గాంధీ నాయక్,ఎఫ్ఎస్ సిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరములు,మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు దికొండ వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు బాకీ ప్రేమ్ కుమార్, మండలం పార్టీ ప్రధానకార్యదర్శి కైరోజు సత్యనారాయణ,మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ,మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ బాబర్, పట్టణ అధ్యక్షుడు మసూరం వెంకట నారాయణ, మండల యూత్ ఉపాధ్యక్షుడు కుంచం హరీష్,నాయకులు డికొండ రమేష్,డి. మహేష్,శోభన్,రణదీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే సంపూర్ణ అభివృద్ధి

**- కాంగ్రెస్ జిల్లా నాయకులుగాదె**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) మే1:** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే దేశంలోని పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకుడు గాదె మహేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. మ్యానిఫెస్టోలో కరపత్రాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,స్థానిక నాయకులు నామాల బుచ్చయ్య, మహమ్మద్ ఇబ్రహీం పాషా, లింగాల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు ఐలయ్య యాదవ్



**ఓదెల/ పెద్దపల్లి మే 0 1 (అక్షరం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ బుధవారం చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో తమ పూర్తి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్లోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న ప తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి ఐలయ్య యాదవ్ సామశంకర్ మరియు ఉద్యమకారులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాజిరెడ్డి**



**మెదక్ బ్యూరో, మాసయిపేట, మే01(అక్షరం న్యూస్):** క్యాంప్ కార్యాలయంలో మాసాయిపేట్ పట్టణం నుండి సుమారు 50 మందికి పైగా బారాస పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సుహాసినీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.